RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 238 శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# అసెంబ్లీ ఘటనపై సర్కార్ ఫ్లాష్ సర్వే..

## బీఆర్ఎస్ తీరును ప్రజలు తప్పుపట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణలో గత 3 రోజుల పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫ్లాష్ సర్వే నిర్వహించిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత కంటే బీఆర్ఎస్ నేతల తీరునే ప్రజలు తప్పుబట్టినట్లు సర్వేలో తేలిందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో సభ్యుల హాజరు, వ్యక్తిగత పనితీరు, నియోజకవర్గ సమస్యలను సభలో ప్రస్తావించడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు.. సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు సూచించారు.తెలంగాణ అసెంబ్లీ వేదికగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం మరింత వేడెక్కింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో ఇటీవల అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, ప్రతిపక్షాల వ్యవహారశైలి,



ప్రభుత్వ భవిష్యత్ వ్యూహంపై కీలకంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినట్లు చెబుతున్న ఓ ఫ్లాష్ సర్వే ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ముందు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.
అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలపై ప్రభుత్వం.. ఫ్లాష్ సర్వే చేయించిందని సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో తెలిపారు. ఆ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించలేదని.. బదులుగా బీఆర్ఎస్ నేతల వ్యవహారశైలినే ప్రజలు తప్పుబట్టినట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీన అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివాదం.. ఎర్రవల్లిలో చోటుచేసుకున్న శుద్ధీకరణ కార్యక్రమం వంటి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఘటనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఎమ్మెల్యేలకు వివరించినట్లు తెలుస్తోంది.
ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అసెంబ్లీ కార్యకలాపాలను సజావుగా సాగనివ్వకుండా కుట్ర చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఫామ్‌హౌస్‌లో సమావేశమై సభను అడ్డుకునే వ్యూహాన్ని రూపొందించారని ఆయన విమర్శించినట్లు తెలుస్తోంది. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు సమాచారం.

### సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన

# సీఎల్పీ సమావేశం..



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపైనా చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా శాసనసభను సజావుగా సాగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకునే వ్యూహం రూపొందించారని విమర్శించారు. అధికారం కోల్పోయినా వారు అహంకారం వీడలేదని మండిపడ్డారు. పోలీసు సిబ్బందిలో కేటీఆర్‌కు తాను కనిపించినట్టు ఉన్నానని, అంత ఆక్రోశంతో వారిపై ఆయన దాడులు చేశారని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులపై అనుచితంగా వ్యవహరించారని, మహిళా అధికారుల ఎదుట చొక్కాలు విప్పి ఇబ్బంది కలిగించారని మండిపడ్డారు. శాసనసభాపతినీ అత్యంత అభ్యంతరకరంగా దూషించారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నుంచి రాజకీయంగా ఎదిగి ఆ పార్టీకి నష్టం చేకూర్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం విమర్శించారు.

### ఆర్టీసీని నిర్వీర్యం చేసిన

# బీఆర్ఎస్ ప్రభుత్వం

: మంత్రి పొన్నం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

### ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై అసెంబ్లీలో చర్చ..

# భట్టి విక్రమార్క ఏం చెప్పారంటే..

**హైదరాబాద్:** తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు. అయితే, దీనికి అధిక



వ్యయం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల కారణంగా ఒక్క మెగావాట్‌కు రూ.1.30 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. కేంద్రం నిబంధనలు సడలిస్తే పెట్టుబడులు మరింత పెరుగుతాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందని.. పారిశ్రామిక వృద్ధితో డిమాండ్ భారీగా పెరుగుతోందన్నారు. మరోవైపు, విద్యుత్ సబ్సిడీల కోసం ఏటా రూ.19 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.అలాగే, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపైనా కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు అమ్రాబాద్‌లో 80 గ్రామాల సోలరైజేషన్‌కు పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇందుకోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించి నట్లు వెల్లడించారు.

# ఛాత్రోన్ కీ గూంజ్'

### ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న రాహుల్



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 19న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.దేశ విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రాహుల్ గాంధీ ఈ ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో విద్యార్థులు, యు వతతో ఆయన నేరుగా సమా వేశం కానున్నారు.సోషల్ మీడియా వేదికగా 'జెన్ జీ' విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన రాహు ల్ గాంధీ, 'నా ప్రియమైన విద్యార్థులారా, యువతరమా.. దేశంలో దెబ్బతిన్న విద్యా వ్యవస్థ మీ ఆశల దివ్వెలను ఆర్పివేసి, భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తోంది' అంటూ ఆం దోళన వ్యక్తం చేశారు.ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి ప్రతి విద్యార్థి స్వరం, వారి బా ధలు, సూచనలు వినడం ఎంతో అవసరమని రాహుల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమ స్యలను, సలహాలను పంచుకోవడానికి ప్రత్యేక లింక్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

# విజయ్ కు ఈసీ బిగ్ న్యూస్

## టీవీకే పార్టీ, గుర్తుపై కీలక నిర్ణయం..!

**తమిళనాడు:** ఈ ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఘన విజయం సాధించడమే కాకుండా, ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేసిన టీవీకే అధినేత విజయ్ కు కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగానికి 2024లో నమోదైన రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ ఇచ్చిన ఈసీ.. ఇవాళ రాష్ట్ర పార్టీగా గుర్తింపు నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే టీవీకే గుర్తు విజిల్ ను ఆ పార్టీకి శాశ్వత చిహ్నంగా కూడా కేటాయించింది. దీంతో టీవీకే శ్రేణులు సంతోషంలో మునిగిపోయాయి. ఈసీ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం విజయ్ సుదీర్ఘ ట్వీట్ పెట్టారు.నా హృదయంలో నిలిచిన తమిళనాడు ప్రజలందరికీ విజయ్ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా, మీరు నాపై అపారమైన ప్రేమను కురిపించారు, నా జీవితంలో ఒక అరుదైన, ఉన్నతమైన స్థానాన్ని



కల్పించడమే కాకుండా, ప్రతి ఇంట్లోనూ, ప్రతి హృదయంలోనూ–ఒక కుటుంబ సభ్యుడిగా, బంధువుగా, కొడుకుగా, సోదరుడిగా, తమ్ముడిగా–నాకు శాశ్వత స్థానాన్ని ఇచ్చి, అమ్మలాంటి ఆప్యాయతతో నన్ను ఆదరించారని విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. తమకు సర్వస్వం ప్రసాదించిన తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ సమాజానికి కృతజ్ఞతలు ఎలా తీర్చుకోవాలనే దానిపై ఆలోచించి, దానికి ప్రతీకగా 2024లో 'తమిళనాడు విక్టరీ పార్టీ' (ుఎఖ)ని ప్రార ంభించామన్నారు.లౌకిక సామాజిక న్యాయం అనే విధానంతో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి కేవలం 27 నెలలే అయ్యిం దని, అయినప్పటికీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో నిరూపి తమైనట్లుగా, తమిళనాడు రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని అద్భుతాన్ని తాము సాధించామన్నారు. 35% ఓట్లతో, మీరు టీవీకేని అతిపెద్ద పార్టీగా నిలబెట్టారన్నారు. మీ తీర్పును గౌరవిస్తూ, ప్రజాస్వామ్య శక్తుల మద్దతుతో, మీ సేవకుడిగా మరియు తమిళనాడు ప్రజల ముఖ్యమంత్రిగా, అవినీతి రహిత, నిజాయితీతో కూడిన పరిపాలనను అందించాలనే ఆశయానికి కట్టుబడి ఉన్నానని విజయ్ తెలిపారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చాలి'..

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం


**అమరావతి:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు లేదా ఇంటి స్థలం పట్టా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణం, పేదల ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణపై అమరావతిలో ఈ రోజు (గురువారం) జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్షించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 1.43 లక్షల మందిని ఇళ్ల పట్టాలకు అర్హులుగా గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరో 1.26 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, అక్టోబర్ 15 నాటికి వాటన్నింటినీ పూర్తిచ స్తామన్నారు. 1,692 గ్రామాల్లో సుమారు 18 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించామని వివరించారు. కొత్తగా ఎంతమందికి ఇళ్ల పట్టాలి వ్వాలి? ఎంతమంది ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించాల్సి ఉందనే అంశంపై పక్కాగా లిస్ట్ ప్రిపేర్



చేయాలని సీఎం ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పట్టాలు పంపిణీ చేయాలని సూచించారు.ఏపీలో గృహ నిర్మాణ పురోగతి వివరాలపై చంద్రబాబు ఆరా తీయగా.. ఇప్పటివరకు 5.92 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైనట్టు అధికారులు తెలిపారు. మరో 5.32 లక్షల ఇళ్లు ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న అన్ని గృహాలనూ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఇళ్ల నిర్మాణం, ఇంటి పట్టాల పంపిణీ విషయంలో కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేసిన ఆయన.. 10 రోజుల్లో సమగ్ర యాక్షన్ ప్లాన్‌తో రావాలని ఆదేశించారు.ఇంటి నిర్మాణం, పట్టాల అంశాలకు జిల్లా కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తిచేసేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కూడా చొరవ తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందుకోసం టైమ్‌బౌండ్ ప్రోగ్రాం రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఆదేశించారు.

# మమల్ని గెలిపిస్తే 5 వేల డాలర్ల చొప్పున ఇస్తాం

: ట్రంప్



**అమెరికా:** అమెరికాలో త్వరలో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో ఉన్న అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ తాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి చట్టసభల్లో తమకు మెజారిటీ దక్కేలా చేస్తే వయోజనులైన అమెరికన్లకు ఒక్కొ క్కరికీ 5 వేల డాలర్ల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ చెల్లింపులకు ట్రంప్ డివిడెండ్ అని కూడా ఆయన పేరుపెట్టారు. 'డివిడెండ్' ఇచ్చేం దుకు అధ్యక్షుడు ట్రంప్ ఓ షరతు కూడా విధించారు. ఈ డబ్బును అమెరికాలో మాత్రమే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు. 'ఈ డబ్బును మీరు కెనడాలో ఖర్చు పెట్టకూడదు. చైనా, జర్మనీ పర్యటనలకు వెళ్లి ఖర్చు చేయకూడదు. అమెరికాలోనే ఈ డబ్బును వినియోగించాలి' అని అన్నారు. ఓటింగ్ సరళిని ప్రభావితం చేసేలా ట్రంప్ ఇలా బహిరంగంగా ఓటర్లకు డబ్బు ఆశ చూపించడం అమెరికాలో కలకలానికి దారి తీసింది.

# ముజాహిద్‌పూర్‌లో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి

- 9 నెలలవుతున్నా మోక్షం నోచుకోని బీసీ కాలనీ సైడ్ డ్రైనేజ్ పనులు
- చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న ఇళ్ల ముంగిళ్లు
- మండల అధికారులు, సర్పంచ్, అభివృద్ధిపై నిర్లక్ష్యం వీడాలి
- బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం






?కుల్కచర్ల, సెప్టెంబర్ 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని, గ్రామస్థుల సమస్యలను పట్టించుకోవడంలో సర్పంచ్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామంలో మౌలిక వసతులు కరువయ్యాయని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని పరిస్థితులపై సారా శ్రీనివాస్ మాటాడుతూ.. 9 నెలల గడుస్తున్నా ప్రారంభం కాని పనులు ముజాహిద్‌పూర్ గ్రామం లోని బీసీ కాలనీ పైకేరి ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నుండి నీటి పారుదల మరియు మురుగునీటి సమస్యకు చెక్ పెట్టేందుకు గత ఏడాది డిసెంబర్ 22వ తేదీన అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా శిలాఫలకం ఏర్పాటు చేసి పనులు ప్రారంభించారు. కానీ, నేటికి సరిగ్గా 9 నెలలు గడుస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కనీసం మట్టిపని కూడా ప్రారంభించకపోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. కేవలం ప్రకటనలకే పరిమితమై, ఆచరణలో మాత్రం శూన్యంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**9 నెలల గడుస్తున్నా ప్రారంభం కాని డ్రైనేజ్ పనులు**

ముజాహిద్‌పూర్ గ్రామంలోని బీసీ కాలనీ పైకేరి ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నుండి మురుగునీటి సమస్యకు చెక్ పెట్టేందుకు గత ఏడాది డిసెంబర్ 22వ తేదీన అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా శిలాఫలకం ఏర్పాటు చేసి పనులు ప్రారంభించారు. కానీ, నేటికి సరిగ్గా 9 నెలలు గడుస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కనీసం మట్టిపని కూడా ప్రారంభించకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ఇప్పటికీ సైడ్ డ్రైనేజీ పనులు నిర్మించకపోవడం అత్యంత ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

**300 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.. కానీ 30 కూడా ఇవ్వలేదు**

గ్రామానికి ఏకంగా 300 ఇంద్రమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఘనంగా ప్రచారం చేసుకున్న పాలకులు, క్షేత్రస్థాయిలో మాత్రం లబ్ధిదారులకు తీవ్ర మోసం చేశారని సారా శ్రీనివాస్ మండిపడ్డారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇస్తామని చెప్పి కనీసం 30 ఇళ్లు కూడా మంజూరు చేయలేదని, నిరుపేదల ఆశలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చెరువులను తలపిస్తున్న రోడ్లపై నిలిచిన మురుగునీరు..**

గ్రామానికి చెందిన చెక్క మహబూబ్ ఇంటి వద్ద మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర దుర్భర జీవితం గడుపుతున్నారు. ఆ ప్రాంతంలో చిన్నపాటి వర్షం కురిసినా చుట్టుపక్కల ఇళ్లలోని మురుగునీరు, వర్షపు నీరు అంతా మహబూబ్ ఇంటి ముంగట నిలిచిపోయి చిన్నపాటి చెరువును తలపిస్తోందని తెలిపారు. ఇళ్ల ముందు నీరు నిలవడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, విపరీతంగా పెరిగిన దోమలు, ఈగలతో కాలనీవాసులు తీవ్ర అనారోగ్యాలపాలై రోగాల బారిన పడే ప్రమాదం ఉందని మహబూబ్ ఆవేదన వ్యక్తం చేసినట్లు సారా శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై బాధితులు, చుట్టుపక్కల ఇళ్ల వాసులు పలుమార్లు గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి సర్పంచ్‌కు విన్నవించినప్పటికీ ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**

గ్రామంలోని పలు కాలనీలలో ప్రజలు తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో సతమతమవుతున్నా సర్పంచ్ మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని సారా శ్రీనివాస్ ఆరో పించారు. స్థానిక సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన మండల స్థాయి అధి కారులు సైతం గ్రామంపై దృష్టి సారించకపోవడం వల్లనే ఈ దుస్థితి నెలకొందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, నిర్మాణానికి నోచుకోని బీసీ కాలనీ సైడ్ డ్రైనేజ్ పనులని ప్రారంభించి అలాగే గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని సారా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు పుస్తకాలు ఆట వస్తువుల పంపిన



- ఈ కార్యక్రమనికి హాజరైన ఎంఈఓ, గ్రామ సర్పంచ్,

పరిగి, సెప్టెంబర్ 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) : వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్ట కోడూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఎస్ఆర్టి ఫౌండర్ రమ్య వారి కూతురు తన్విశ్రీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఆట వస్తువులు రాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఫౌండర్ రమ్య మాట్లా డుతూ.. విద్యార్థులకు చదవడంపై పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు పాఠశాలలో అందుబాటులో ఉన్న లైబ్రరీలకు తమ వంతుగా పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ.. ఫోన్ చూసి యూట్యూబ్, ఇన్స్టా, ఫేస్బుక్ వంటి వాటి ద్వారా చూసినది తక్కువగా గుర్తుంటుందని, అదే చదివితే ఎన్ని సంవత్సరాలైనా గుర్తుంటుందని వివరించారు. మన మేధాసంపత్తిని పెంపొందించుకోవడానికి గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి అవసరమని, పుస్తకాలు చదవడం వల్ల పైచదువులకు వెళ్లినప్పుడు ఓపికగా ఉన్నతమైన చదువులు చదవడానికి పేషెన్సీ ఉంటుందని తెలిపారు. సర్పంచ్ పొనుముని మాణిక్యం మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా మనం ఒక నిలకడమైన విషయ పరి జ్ఞానం నేర్చుకుంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏడవ తరగతి విద్యార్థి ఆరుష్ భగవద్గీతలోని ఇరవై శ్లోకాలను సులువుగా జ్ఞప్తికి తెచ్చుకొని చదవడం విశేషం. అతన్ని అభినందిస్తూ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంఈఓ ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఎస్ఆర్టి ఫౌండేషన్ వారు ప్రత్యేక బహుమతులను అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, రాక్స్ ఆట వస్తువులు అందించినందుకు ఫౌండర్ వారికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శరత్ బాబు, డి.చంద్రశేఖర్, లక్నాపూర్ శ్రీనివాస్, మధుసూదన్ రావు, షేక్ సాదిక్, కరుణాకర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




వికారాబాద్, సెప్టెంబర్ 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) : పేద విద్యార్థుల ఉసురు తగలకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు డీఎస్పీ సంయుక్త వేదిక ఆధ్వర్యంలో భారీ ధర్నా, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం వెంటనే స్పందించాలి. దాదాపు పద్నాలుగు వేల కోట్ల రూపాయల భారీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యార్థుల విద్యా హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు అర్థాంతరంగా చదువులు మానేసే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని గుర్తుచేశారు. పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించకుండా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు.. సామాజిక వర్గాల విద్యార్థులపై చూపుతున్న ఈ వివక్షను తక్షణమే మానుకోవాలని హెచ్చరించారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, తక్షణమే బకాయిలను కళాశాలల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.. ఒకవేళ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే రేవం త్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా మహా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ మల్లికార్జున్, నాయకులు వెంకటేష్ అడ్వకేట్ రాజేందర్ గౌడ్, డిగ్రీ, పీజీ వృత్తి విద్య కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

- కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్



కుల్కచర్ల, సెప్టెంబర్ 10 ( తెలంగాణ డైలి న్యూస్ ) : వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావ లేకుండా నిబంధనల ప్రకారం జరుపుకోవాలని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ సూచించారు. వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్టించే వారు తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఆయన పలు కీలక సూచనలు చేస్తూ.. ఉత్సవ కమిటీలు ఉచిత సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండపాల ఏర్పాటుకు స్థల యజమాని, పంచాయతీ, ఫైర్, విద్యుత్ శాఖల అనుమతులు తప్పనిసరిగా పాటించాలన్నారు.

**ముఖ్యమైన మార్గదర్శకాలు..**

రహదారులకు, ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండపాలు మరియు స్వాగత తోరణాలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలి.

లౌడ్ స్పీకర్లను పాఠశాల సమయాల్లో పెట్టకూడదని, సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతించబడిన డెసిబెల్స్‌లో వినియోగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు, మందుగుండు సామగ్రిని వినియోగించరాదని హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అల్లర్లకు తావులేకుండా, యువకులు మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి ప్రవర్తిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

**ప్రజా ప్రతినిధులు, సూచనలు**

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మన సంప్రదాయ పండుగలను అందరూ శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను పూజించాలని ప్రోత్సహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎవరికైనా ఎలాంటి సందేహాలున్నా లేదా అనుమతుల విషయంలో సహాయం కావాలన్నా స్థానిక పోలీసులను సంప్రదించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా తక్షణ చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# షాద్‌నగర్ కారు రాజకీయాల్లో కొత్త చర్చ

- రాష్ట్ర స్థాయిలో దూకుడు.. నవీన్ రెడ్డి బలమైన పునాది



షాద్ నగర్, సెప్టెంబర్ 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) : రాష్ట్ర రాజకీయాల్లో దూకుడు.. షాద్‌నగర్ రాజకీయాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఒక కారు.. రెండు దారులు అనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది. అయితే, ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కేవలం రాష్ట్రస్థాయి కార్యక్రమాలకే పరిమితం కాదనే విషయం క్షేత్ర స్థాయి పరిశీలిస్తే స్పష్టమవు తోంది. రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూనే, షాద్ నగర్ నియోజకవ ర్గంలో పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ నవీన్ రెడ్డి తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.

**క్షేత్రస్థాయిలో పట్టు.. కార్యకర్తలకు నిత్యం అండ**

నవీన్ రెడ్డి కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితమయ్యారనే ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఆయనకు ప్రత్యేకమైన కేడర్ ఉంది. కార్యకర్తలతో ఆయన నిరంతరం మమేకమ వుతూ, వారికి అవసరమైన ప్రతిసారీ అండగా నిలుస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పంది స్తూ, గ్రామస్థాయిలో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.

**కోట్ల రూపాయల అభివృద్ధి పనులు**

నాయకుడి బలాన్ని ఆయన కనిపించే ప్రాంతాన్ని బట్టే కాకుండా, ప్రజలకు చేసిన సేవలను బట్టి అంచనా వేయాలి. షాద్‌నగర్ గడ్డపై అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలో 62 ఐమ్యాక్స్ లైట్లు ఏర్పాటు. తాగునీటి సమస్య పరిష్కారానికి 26 బోర్లు వేయించడం. వివిధ అభివృద్ధి కార్య క్రమాల కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించడం ద్వారా నియోజకవర్గంపై తన ప్రత్యేకతను చాటుకున్నారు.

**తక్కువ చేసి చూపే ప్రయత్నాలు ఫలిస్తాయా?**

రాష్ట్రస్థాయిలో పార్టీ కోసం పోరాడుతున్నారనే ఒక్క కారణంతో.. షాద్‌నగర్‌లో ఆయన ప్రభావాన్ని, కేడర్‌ను తక్కువ చేసి చూపించే కొన్ని రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ నవీన్ రెడ్డి అనుచరుల్లో ఉంది. అయితే, ప్రజల్లో మరియు కార్యకర్తల్లో ఉన్న ఆదరణే ఏ నాయకుడికైనాసరే అసలైన బలమని, ఇలాంటి వ్యూహాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పనిచేస్తాయనేది కాలమే నిర్ణయిస్తుందని వారు అంటున్నారు.

**షాద్‌నగర్ భవిష్యత్తు ఎటు వైపు**

షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ భవిష్యత్తును కేవలం కొందరి శైలి మాత్రమే నిర్ణయించలేదు. పార్టీ కేడర్ బలం, ప్రజల ఆదరణ, అధిష్టానం నిర్ణయం ఇవన్నీ చాలా కీలకం. రాష్ట్ర రాజకీయాల్లో దూకుడుగా ముందుకు వెళ్తూనే, షాద్‌నగర్‌లోనూ తనదైన బలమైన పునాదిని వేసుకుంటున్న నవీన్ రెడ్డి రాజకీయ ప్రాధాన్యత రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# రైతులకు నూతన సాంకేతికతలపై శిక్షణ



- ఆత్మ చైర్మన్ కక్కునూరి శ్రీనివాస్ రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 11 ( తెలంగాణ డైలి న్యూస్ ) : పరిగి మండలంలోని నస్కల్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ కక్కునూరి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డివిజన్ పరిధిలో ఆత్మ పథకం ద్వారా రైతన్నలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం విలువ ఆధారిత పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతును కేంద్రంగా చేసుకొని, వ్యవసాయ అనుబంధ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి రైతులకు మెరుగైన సాంకేతిక సేవలు అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

?ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ మాట్లాడుతూ, రసాయన రహిత వ్యవసాయమే ధ్యేయంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూసారం ఇనుమడించడమే కాకుండా, సాగు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమె వివరించారు. కార్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం మరియు నీమాస్త్రం వంటి ప్రకృతిసిద్ధమైన పద్ధతులను స్వయంగా ఎలా తయారు చేసుకోవాలో, వాటి ద్వారా పంటలలో చీడపీడలను ఎలా నివారించాలో ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రైతులు పాటించాల్సిన పలు మెళకువలు, సలహాలు, సూచనలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ డివిజనల్ టెక్నాలజీ మేనేజర్లు, ఆత్మ డైరెక్టర్లు, నస్కల్ గ్రామ కౌన్సిలర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వమే గుండాగిరీకి పాల్పడుతోంది కేసీఆర్ ఇంటి మీద దాడికి వేలాదిమందిని రేవంత్ పంపాడు



తెలంగాణలో ప్రభుత్వమే గుండాగిరీకి పాల్పడుతోందని, కేసీఆర్ ఇంటి మీద దాడికి మహిళా ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీకి వెళ్తున్న తమను రాష్ట్ర పోలీసులే అడ్డగించి దాడి చేశారని, తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని తెలిపారు. కేసీఆర్ ఇంటి మీదకు దాడి చేయడానికి రేవంత్ రెడ్డే పోలీస్ ఎస్కార్ట్‌ను ఇచ్చి వేలాది మంది గూండాలను పంపించాడని ఆయన ధ్వజమెత్తా రు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ జనరేటెడ్ ఫోటో లను చేసి తమ నాయకుల మీద 4 కేసులు పెట్టారని తెలిపిన జగదీశ్ రెడ్డి.. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసి తిరిగి వారి మీదనే కేసులు పెట్టారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి అరా చకాలకు సంబంధించి మానవ హక్కుల కమిషన్ దగ్గర, మహిళా కమిషన్ దగ్గర ఫిర్యాదు చేయడానికి పేర్కొన్నారు.

# 105 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**వికారాబాద్, సెప్టెంబర్ 11 ( తెలంగాణ దైలి న్యూస్ :** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ అనంతగిరిపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 105 మంది విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ డ్రెస్సెస్) పంపిణీ చేశారు. ?సుమారు ఒక్కో దుస్తుల జత విలువ రూ. 400 చొప్పున మొత్తం రూ. 42,000 విలువైన దుస్తులను వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీజేఎంయూ గౌరవ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి తన సొంత నిధులతో విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడం తన బాధ్యత అని, చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శాసనసభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌కు, అలాగే వికారాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు, సోషల్ మీడియా ప్రతినిధులు కురువ శీను, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన పరిగి వికారాబాద్ రోడ్డు పనులు

- గోతుల రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా..
- ఏదో ఒకచోట పనులు జరిగితే సరిపోతుందా..
- ఎమ్మెల్యేనిర్లక్ష్యంవీడిక్షేత్రస్థాయిలో పరిశీలించాలి..
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై మండిపడ్డ - కౌన్సిలర్ బి. రవికుమార్





**పరిగి, సెప్టెంబర్ 11 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** స్థానిక ఎమ్మెల్యే, రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం నత్తనడకన కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు, ప్రారంభించి నెలలు గడుస్తున్న ముందుకు సాగని పనులు బ్రిడ్జిల పరిశీలనకే పరిమితమైన ఎమ్మెల్యే, క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల్లో వేగవంతం పెంచి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్న ఆయా గ్రామాల ప్రజలు, పరిగి పట్టణ కేంద్రంలో అత్యంత కీలకమైన పరిగి వికారాబాద్ ఫోర్ - లైన్ రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం మాటలకే పరిమితమైన ఎమ్మెల్యే, తీరుపై కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, 10వ వార్డు కౌన్సిలర్ బి. రవికుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ తీరును, అధికారిక నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. సుమారు 5 నెలలు గడుస్తున్నప్పటికీ పూర్తి కాని బ్రిడ్జిల నిర్మాణం పరిగి–వికారాబాద్ ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో ఏమాత్రం వేగం లేదని ఆరోపించారు. కాంట్రాక్టర్ల వైఫల్యం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీనివల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరకపోగా నిత్యం నరకం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుకుంపల్లి గేటు నుండి కేవలం అర కిలోమీటర్ మేర మాత్రమే నామమాత్రపు పనులు జరుగుతున్నాయని, కానీ రుకుంపల్లి గేటు నుండి బూరుగుపల్లి గేటు వరకు రోడ్డును పూర్తిగా తవ్వి వదిలేశారని రవికుమార్ దుయ్యబట్టారు. ఎక్కడికక్కడ భారీ గుంతలు ఏర్పడి, వర్షం వస్తే బురదమయంగా, పొడి వాతావరణంలో విపరీతమైన ధూళితో రోడ్లు అధ్వాన్నంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**వాహనదారుల అవస్థలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా...**

పదేపదే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించడానికి వెళ్తూ పనులు వేగంగా జరుగుతున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యేకు.. రుకుంపల్లి గేటు నుంచి బూరుగుపల్లి గేటు వరకు దెబ్బతిన్న రోడ్లు, గుంతలమయంగా మారిన ప్రయాణం కనిపించడం లేదా అని రవికుమార్ సూటిగా ప్రశ్నించారు. కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ క్షేత్ర స్థాయి వాస్తవాలను విస్మరిస్తున్నా రని విమర్శించారు. రోడ్డును పూర్తిగా తవ్వి వదిలేయడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు మరియు ఇతర ప్రయాణికులు తీవ్ర ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రోజూ వేలాది మంది రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై ప్రయాణం అంటేనే ప్రజలు గడగడలాడిపోయే పరిస్థితి వచ్చిందని, అయినా సంబంధిత శాఖల అధికారులలో గానీ, ప్రజా ప్రతినిధులలో గానీ చలనం లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.

**కలెక్టరేట్‌కు నిత్యం వేలాదిగా రాకపోకలు.. రోడ్డు దుస్థితిపై మండిపాటు**

కేంద్రమైన వికారాబాద్‌లోని కలెక్టరేట్‌కు వివిధ సేవల కోసం, ప్రభుత్వ పనుల నిమిత్తం పరిగి నియోజకవర్గం నుండి నిత్యం వేల సంఖ్యలో ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారని కౌన్సిలర్ బి. రవికుమార్ గుర్తుచేశారు. ఇంతటి రద్దీ కలిగిన ప్రధాన రహదారిని పూర్తిగా గుంతలమయం చేసి వదలడం వల్ల ప్రయాణికులు నరకం చూస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లా కేంద్రానికి వెళ్లే ముఖ్యమైన రోడ్డే ఈ విధంగా అధ్వాన్నంగా తయారైతే, సామాన్య ప్రజలు ప్రభుత్వ అధికారులను ఎలా ఆశ్రయించాలని ఆయన ప్రశ్నించారు. రోడ్డుపై ప్రయాణిస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు పాలకులకు, అధికారులకు పట్టకపోవడం దారుణమని విమర్శించారు.

**కోట్ల నిధుల కేటాయింపు ప్రకటనలపై విమర్శలు**

పరిగి అభివృద్ధికి కోట్లకు కోట్లు రూపాయలు తెస్తున్నానని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుపుతున్నానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యేకు.. నియోజకవర్గ కేంద్రంలోనే అస్తవ్యస్తంగా, అగమ్యగోచరంగా మారిన ఈ రోడ్ల దుస్థితి కనిపించడం లేదా అని రవికుమార్ ప్రశ్నించారు. మాటల్లో అభివృద్ధి చెబుతూ, చేతల్లో పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు.

ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రచార ఆర్భాటాలు మానుకొని

వికారాబాద్ రోడ్డు నిర్మాణ పనులను బ్రిడ్జిల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తవ్వి వదిలేసిన రోడ్లలో ఏర్పడిన భారీ గుంతలను వెంటనే పూడ్చి, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# హెయిర్ స్పా చేయించుకుంటే జుట్టు సమస్యల నుంచి బయట పడవచ్చా నిపుణులు ఏం చెబుతున్నారు



జుట్టు రాలడం సమస్యతో బాధపడేవారు తరచూ హెయిర్ స్పా వంటి సౌందర్య చికిత్సలను ఆశ్రయిస్తుంటారు. జుట్టుకు పోషణ అందించడం, మూలాలను బలోపేతం చేయడం, రక్త ప్రసరణ మెరుగుపరచడం, జుట్టు రాలడాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు హెయిర్ స్పా వల్ల కలుగుతాయని ప్రచారం జరుగుతోంది. అయితే హెయిర్ స్పా నిజంగా జుట్టు రాలడాన్ని ఆపగలదా అనే ప్రశ్నకు సమాధానం సాధారణంగా లేదు అనే చెప్పాలి. సాధారణ హెయిర్ స్పా ప్రధానంగా జుట్టును శుభ్రపరచడం, కండిషనింగ్ చేయడం, జుట్టు మృదువుగా, మెరుపుగా కనిపించేలా చేయడం వంటి సౌందర్య ప్రయోజనాల కోసం చేస్తారు. సాధారణ హెయిర్ స్పాలో షాంపూతో జుట్టును శుభ్రం చేయడం, కండిషనింగ్ మాస్క్ లేదా క్రీమ్ వేయడం, తలకు మసాజ్ చేయడం, ఆవిరి లేదా వేడి చికిత్స ఇవ్వడం, చివరగా జుట్టును కడిగి కండిషనింగ్ చేయడం, ఆరబెట్టడం లేదా స్టైలింగ్ చేయడం వంటి ప్రక్రియలు ఉంటాయి. పొడిబారిన, రసాయనాల వల్ల దెబ్బతిన్న జుట్టును ఇవి మృదువుగా, సులభంగా దువ్వుకునేలా చేస్తాయి. జుట్టు విరిగిపోవడం తగ్గితే, జుట్టు రాలడం కూడా తగ్గినట్లు కనిపిస్తుంది.

**రాలడం, విరగడం ఒకటే కావు..**

అయితే జుట్టు రాలడం, జుట్టు విరిగిపోవడం రెండూ ఒకటే కావు. జుట్టు రాలడం అంటే జుట్టు కుదురు నుంచి బయటకు రావడం. జుట్టు విరిగిపోవడం అంటే జుట్టు పొడవులోని ఏదో ఒక భాగంలో వెంట్రుక తెగిపోవడం. కండిషనింగ్ వంటి చికిత్సలు జుట్టు విరిగిపోవడాన్ని కొంతవరకు తగ్గిస్తాయి. కానీ జుట్టు కుదుర్ల నుంచి రాలిపోవడానికి కారణమయ్యే సమస్యను అవి తప్పనిసరిగా పరిష్కరించవు. జుట్టు రాలడానికి అనేక వైద్యపరమైన కారణాలు ఉంటాయి. ఆండ్రోజెనెటిక్ అలోపేషియా, థైరాయిడ్ సమస్యలు, పోషకాహార లోపాలు, హార్మోన్లలో మార్పులు, అనారోగ్యం, ఒత్తిడి, కొన్ని మందుల వాడకం వంటి కారణాల వల్ల జుట్టు రాలుతుంది. కాబట్టి కేవలం సౌందర్య చికిత్సతో ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడం సాధ్యం కాదు. హెయిర్ స్పా వల్ల తక్షణంగా కనిపించే ప్రయోజనాలు ప్రధానంగా సౌందర్యపంమైనవే. జుట్టు మృదువుగా, మెరుస్తూ, చిక్కులు లేకుండా, సులభంగా నిర్వహించుకునేలా మారుతుంది. తలకు చేసే మసాజ్ కొంత విశ్రాంతిని కూడా కలిగిస్తుంది. అయితే తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు మందం పెరుగుతుందని సూచించే పరిమిత పరిశోధనలు ఉన్నప్పటికీ, హెయిర్ స్పా సాధారణ జుట్టు రాలడాన్ని చికిత్స చేస్తుందని నిర్ధారించే

**బలమైన ఆధారాలు లేవు.**

చికిత్సల ప్రయోజనం ఎంత..

జుట్టు పొడిబారడం, పెళుసుగా మారడం, చిక్కులు పడటం, తరచూ రంగులు వేయడం, బ్లీచింగ్, వేడి పరికరాలతో స్టైలింగ్ చేయడం లేదా స్ట్రెయిటెనింగ్ చేయడం వంటి కారణాలతో జుట్టు దెబ్బతింటే కండిషనింగ్ చికిత్సలు కొంత ప్రయోజనం ఇస్తాయి. ఇవి జుట్టుకు కలిగే యాంత్రిక నష్టాన్ని, తద్వారా జుట్టు విరిగిపోవడాన్ని తగ్గిస్తాయి. కానీ జుట్టు కుదుర్ల నుంచి ఎక్కువగా రాలిపోవడం, పాపిడి వెడల్పు పెరగడం, నుదుటి భాగంలో జుట్టు తగ్గడం, బట్టతల మచ్చలు ఏర్పడటం లేదా జుట్టు క్రమంగా పలుచబడటం వంటి లక్షణాలు ఉంటే హెయిర్ స్పా అసలు సమస్యను పరిష్కరించదు. హెయిర్ స్పా ఉత్పత్తుల్లో రసాయనాలు ఉంటాయా అనే విషయంలో కూడా జాగ్రత్త అవసరం. రసాయనాలు లేవు అనే ప్రచారాన్ని పూర్తిగా నమ్మకూడదు. నీరు, నూనెలు, మొక్కల నుంచి తీసిన పదార్థాలు, ప్రోటీన్లు కూడా రసాయనాలే. ఏ పదార్థాలు ఉన్నాయి, వాటి మోతాదు ఎంత, ఎలా ఉపయోగిస్తున్నారు అనేదే ముఖ్యమైన విషయం. హెయిర్ స్పా ఉత్పత్తుల్లో సోడియం లారెత్ సల్ఫేట్ వంటి శుభ్రపరిచే పదార్థాలు, కండిషనింగ్ పదార్థాలు, సిలికోన్లు, సువాసనలు, సంరక్షణ పదార్థాలు, ఇతర సౌందర్య పదార్థాలు ఉం టాయి. కొంతమందిలో ఇవి తలపై మంట, చికాకు లేదా అలర్జీ వంటి సమస్యలకు కారణం అవుతాయి. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు ఉపయోగించే ఉత్పత్తుల గురించి తెలుసుకోవడం అవసరం.

**ఖర్చు ఒకేలా ఉండదు..**

అయితే సాధారణ కండిషనింగ్ హెయిర్ స్పా, జుట్టు స్ట్రెయిటెనింగ్, రిలాక్సింగ్, పెర్మింగ్ లేదా కలరింగ్ వంటి రసాయన చికిత్సలతో కూడిన సేవలు ఒకేలా ఉండవు. ఇటువంటి రసాయన ప్రక్రియలు జుట్టు నిర్మాణాన్ని మార్చుతాయి. బ్లీచింగ్, హెయిర్ డై, స్ట్రెయిటెనింగ్ వంటి చికిత్సలను తరచూ చేయడం వల్ల జుట్టు నిర్మాణం దెబ్బతినే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తు న్నాయి. భారత్‌లో హెయిర్ స్పా ధరకు ఒకే రకమైన నిర్ణీత రేటు లేదు. నగరం, సెలూన్, జుట్టు పొడవు, జుట్టు సాంద్రత, ఉపయోగించే ఉత్పత్తుల బ్రాండ్, ఆవిరి, ప్రత్యేక మాస్కులు, ఆంప్యూల్స్ వంటి అదనపు సేవలను బట్టి ధర మారుతుంది. సాధారణ హెయిర్ స్పాకు సుమారు రూ.800 నుంచి రూ.1,500 వరకు, ప్రీమియం చికిత్సలకు రూ.2వేల నుంచి రూ.3,500 లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ప్రాంతం, సెలూన్‌ను బట్టి ధరల్లో గణనీయమైన తేడా ఉంటుంది. హెయిర్ స్పా బుక్ చేసుకునే ముందు ఆ ధరలో ఏ సేవలు ఉన్నాయో తెలుసుకోవడం మంచిది. తక్కువ ధరగా కనిపించే ప్యాకేజీలో ప్రాథమిక చికిత్స మాత్రమే ఉంటుంది. సీరమ్, ఆంప్యూల్, ప్రత్యేక మాస్క్, బ్లో డ్రై వంటి అదనపు సేవలను తీసుకుంటే చివరి బిల్లు పెరుగుతుంది. అంతేకాదు, ఎక్కువ ధర ఉన్న యాంటీ హెయిర్ ఫాల్ స్పా నే జుట్టు రాలడానికి అత్యంత ప్రభావవంతమైన చికిత్స అని భావించకూడదు. వైద్యపరమైన జుట్టు రాలడానికి కారణాన్ని గుర్తించి చికిత్స చేయడానికి హెయిర్ స్పా ప్రత్యామ్నాయం కాదు.

**ఈ లక్షణాలు కనిపిస్తే..**

జుట్టు అకస్మాత్తుగా లేదా వేగంగా రాలడం ప్రారంభమైతే, తలపై బట్టతల మచ్చలు ఏర్పడితే, తల చర్మంపై ఎర్రదనం, పొట్టు, నొప్పి లేదా తీవ్రమైన దురద ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే పాపిడి వెడల్పు పెరగడం, నుదుటి వెంట్రుకలు తగ్గడం, నెలల తరబడి జుట్టు రాలడం కొనసాగడం వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. అలసట, బరువులో మార్పులు, రుతుక్రమంలో మార్పులు వంటి ఇతర శారీరక లక్షణాలతో పాటు జుట్టు రాలడం ఉంటే కూడా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు రాలడానికి కారణాన్ని బట్టి వైద్యుడు తల చర్మం, జుట్టు కుదుర్లను పరిశీలించి అవసరమైతే రక్త పరీక్షలు లేదా ఇతర పరీక్షలు సూచిస్తారు. ఆండ్రోజెనెటిక్ అలోపేషియాకు ఒక రకమైన వైద్య చికిత్స అవసరం అవుతుంది. పోషకాహార లోపాలు, థైరాయిడ్ సమస్యలు, వాపు లేదా తాత్కాలికంగా జుట్టు రాలడం వంటి సమస్యలకు వేర్వేరు చికిత్సా విధానాలు అవసరమవుతాయి. హెయిర్ స్పా జుట్టు సంరక్షణలో ఉపయోగపడుతుంది కానీ జుట్టు రాలడానికి ఇది చికిత్స కాదు. దెబ్బతిన్న జుట్టుకు తేమ అందించడం, జుట్టును సులభంగా నిర్వహించుకునేలా చేయడం, విరిగిపోవడాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. నిజంగా జుట్టు కుదుర్ల నుంచి జుట్టు రాలుతున్నట్లయితే ఖరీదైన హెయిర్ స్పా చేయించుకునే ముందు అసలు కారణాన్ని గుర్తించడం ముఖ్యం. హెయిర్ స్పా చేయించుకోవాలని నిర్ణయించుకుంటే ఉపయోగించే ఉత్పత్తుల పేర్లు, వాటిలోని పదార్థాల వివరాలు తెలుసుకోవడం, అధిక వేడి లేదా గట్టిగా మసాజ్ చేయడాన్ని నివారించడం, తల చర్మంపై సున్నితత్వం లేదా అలర్జీలు ఉంటే ముందుగానే తెలియజేయడం మంచిది.


# మహిళల్లో వస్తున్న లీన్ పీసీఓఎస్ సమస్య అంటే ఏమిటి

## ఏం జరుగుతుంది ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి

సాధారణంగా పీసీవోఎస్ అంటే అధిక బరువు, క్రమం తప్పిన రుతుక్రమం, మొటిమలు, అవాంఛిత రోమాలు వంటి లక్షణాలు గుర్తుకొస్తాయి. అయితే శరీర బరువు సాధారణ స్థాయిలో ఉన్న మహిళల్లోనూ ఈ సమస్య కనిపించే అవకాశం ఉంటుంది. దీనినే లీన్ పీసీఓఎస్ గా పిలుస్తారు. పీసీఓఎస్ కేవలం రుతుసంబంధమైన సమస్య మాత్రమే కాకుండా శరీరంలోని జీవక్రియలపై కూడా ప్రభావం చూపుతుందనే కారణంతో గత మేలో దీనికి పాలీఎండోక్రైన్ మెటబాలిక్ ఓవేరియన్ సిండ్రోమ్ గా పేరు మార్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఎనిమిది మంది మహిళల్లో ఒకరికి ఈ సమస్య ఉన్నట్లు అంచనా. భారత్‌లో సుమారు 11.3 శాతం మంది మహిళలు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. సాధారణ శరీర బరువు ఉన్న మహిళల్లో కూడా రుతుక్రమం సక్రమంగా రాకపోవడం, తరచూ రుతుస్రావం మిస్ అవడం, రుతుస్రావం వచ్చినప్పుడు అధిక రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. శరీరంలో పురుష హార్మోన్ల స్థాయిలు పెరగడం వల్ల ముఖం, శరీరంపై అధికంగా రోమాలు పెరగడం, మొటిమలు, చర్మం జిడ్డుగా మారడం, జుట్టు పలుచబడటం లేదా రాలిపోవడం వంటివి కూడా ఉంటాయి. అండోత్సర్గం సక్రమంగా జరగకపోవడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు, వంధ్యత్వ సమస్యలు కూడా కనిపించే అవకాశముంటుంది.

**ఇన్సులిన్ నిరోధకత ఉంటే..**

పీసీఓఎస్‌కు సంబంధించిన జీవక్రియ సమస్యల్లో ఇన్సులిన్ నిరోధకత ముఖ్యమైనది. దీని వల్ల రక్తంలో చక్కెరను నియంత్రించడంలో శరీరానికి ఇబ్బంది ఏర్పడుతుంది. ముందస్తు మధుమేహం లేదా టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరిగే వీలు ఉంది. మెడ, చంకలు వంటి ప్రాంతాల్లో చర్మం నల్లబడటం, చర్మంపై చిన్న మాంసపు ముద్దలు రావడం, అధికంగా బరువు పెరగడం లేదా బరువు తగ్గడం కష్టంగా మారడం వంటి సమస్యలు కూడా ఉంటాయి. కొందరిలో అలసట, మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన, నిరాశ, నిద్ర సమస్యలు, కటి ప్రాంతంలో అసౌకర్యం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. లీన్ పీసీఓఎస్ అంటే అధిక బరువు లేకపోయినా పీసీఓఎస్‌కు సంబంధించిన హార్మోన్ల, జీవక్రియ మార్పులు ఉండే పరిస్థితి. పీసీఓఎస్ ప్రతి మహిళలో ఒకే విధంగా కనిపించదు. కొందరిలో రుతుక్రమం సక్రమంగా రాకపోవడం, మొటిమలు, ముఖం లేదా శరీరంపై అధిక రోమాలు, జుట్టు పలుచబడటం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. మరికొందరిలో కొన్ని లక్షణాలు మాత్రమే స్వల్పంగా ఉండటంతో సమస్యను గుర్తించకుండా సంవత్సరాల పాటు ఉండే అవకాశం ఉంది. శరీర బరువు ఒక్కటే పీసీఓఎస్‌ను నిర్ణయించే అంశం కాదు. సన్నగా కనిపించే మహిళల్లో కూడా ఇన్సులిన్ నిరోధకత ఉండే అవకాశం ఉంది. ఇన్సులిన్‌కు శరీరం సరిగ్గా స్పందించనప్పుడు దాన్ని భర్తీ చేసేందుకు శరీరం మరింత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ అధిక ఇన్సులిన్ స్థాయిలు పురుష హార్మోన్ల ఉత్పత్తిని పెంచి, సాధారణ అండోత్సర్గానికి ఆటంకం కలిగిస్తాయి. ఫలితంగా రుతుక్రమం సక్రమంగా రాకపోవడం, మొటిమలు, ముఖం లేదా శరీరంపై అధిక రోమాలు పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.



**లక్షణాలు ఎలా ఉంటాయి..**

ఇన్సులిన్ నిరోధకత ఉన్నా ప్రతి ఒక్కరిలో స్పష్టమైన లక్షణాలు కనిపించవు. చాలామందికి వైద్య పరీక్షలు చేయించుకున్న తర్వాతే ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తుంది. దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత ముందస్తు మధుమేహం, టైప్ 2 మధుమేహంతో పాటు ఇతర జీవక్రియ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే పీసీఓఎస్ ఉన్న మహిళలు కేవలం రుతుక్రమం లేదా బయటికి కనిపించే లక్షణాలపైనే కాకుండా తమ జీవక్రియ ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలి. లీన్ పీసీఓఎస్‌లో సాధారణంగా కనిపించే లక్షణాల్లో రుతుక్రమం సక్రమంగా రాకపోవడం లేదా మిస్ అవడం, మొటిమలు, జిడ్డు చర్మం, ముఖం లేదా శరీరంపై అధిక రోమాలు, జుట్టు పలుచబడటం లేదా రాలిపోవడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు, కారణం స్పష్టంగా తెలియని హార్మోన్ల మార్పులు ముఖ్యమైనవి. శరీర బరువు సాధారణంగా ఉండటంతో పాటు లక్షణాలు కూడా స్వల్పంగా ఉంటే లీన్ పీసీఓఎస్‌ను గుర్తించడం ఆలస్యం అవుతుంది. ఈ ఆలస్యం వల్ల భవిష్యత్తులో గర్భధారణకు సంబంధించిన సమస్యలతో పాటు జీవక్రియ ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

**చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలి..**

పీసీఓఎస్‌లో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం కూడా ముఖ్యమే. ఈ సమస్య ఉన్న మహిళల్లో ముందస్తు మధుమేహం, టైప్–2 మధుమేహం, గుండె, ఇతర జీవక్రియ సంబంధిత సమస్యల ప్రమాదం పెరిగే అవకాశం ఉంది. అండోత్సర్గంలో సమస్యలు కూడా ఉంటాయి. అందువల్ల బరువు సాధారణంగా ఉన్నా జీవక్రియ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. లీన్ పీసీఓఎస్‌ను నిర్ధారించడానికి కేవలం ఒక్క పరీక్ష సరిపోదు. వైద్యులు రుతుక్రమ చరిత్ర, కనిపిస్తున్న లక్షణాలు, రక్త పరీక్షలు, హార్మోన్ స్థాయిలు, రక్తంలోని గ్లూకోజ్, ఇన్సులిన్ స్థాయిలు, అల్ట్రాసౌండ్ స్కాన్ వంటి అంశాలను పరిశీలిస్తారు. ఇలాంటి లక్షణాలకు కారణమయ్యే ఇతర సమస్యలను కూడా ముందుగా తొలగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు, ప్రోలాక్టిన్ హార్మోన్ అధికంగా ఉండే పరిస్థితి, ఇతర హార్మోన్ల సమస్యలను పరిశీలించాల్సి ఉంటుంది. పిసీఓఎస్‌లో అండోత్సర్గం సక్రమంగా జరగకపోవడం వల్ల గర్భం దాల్చడంలో ఇబ్బందులు ఏర్పడతాయి. అందువల్ల సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ముఖ్యమైనది. సకాలంలో గుర్తించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

**జీవనశైలి మార్పులు అవసరం..**

లీన్ పీసీఓఎస్‌ను నియంత్రించడంలో జీవనశైలిలో కొన్ని మార్పులు సహాయపడతాయి. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, పీచు పదార్థాలు, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం, అధికంగా శుద్ధి చేసిన చక్కెరలు, అత్యధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా ఇన్సులిన్‌కు శరీరం స్పందించే విధానాన్ని మెరుగుపరచవచ్చు. కొందరిలో లక్షణాలు, జీవక్రియ పరిస్థితిని బట్టి వైద్యులు మందులను కూడా సూచిస్తారు. పీసీఓఎస్‌ను కేవలం రుతుక్రమాన్ని సక్రమం చేయడం లేదా మొటిమలను తగ్గించడం వరకు పరిమితం చేయకుండా, మొత్తం ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహించాల్సిన సమస్యగా చూడాలి. రక్తంలో చక్కెర, ఇన్సులిన్ నిరోధకత వంటి జీవక్రియ అంశాలతో పాటు పునరుత్పత్తి ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించాలి. రుతుక్రమం తరచూ సక్రమంగా రాకపోవడం, మొటిమలు తగ్గకుండా కొనసాగడం, ముఖం లేదా శరీరంపై అధికంగా రోమాలు పెరగడం, మంచిది.

# తిరుమల భక్తులకు టీటీడీ భరోసా.. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంపు!



**తిరుమల:** తిరుమల శ్రీవారి భక్తుల ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచిన టీటీడీ దేశంలోనే తొలిసారిగా సహజ మరణానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం సెప్టెంబర్ 15 నుంచి సాలకట్ల, అక్టోబర్ 12 నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలుశ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల సంక్షేమం కోసం చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో ప్రమాద వశాత్తు మరణించే భక్తుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. అదేవిధంగా, కొండపై సహజంగా మరణించే భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోని ఆలయాల పరిపాలనలో ఇలాంటి పథకం అమలు చేయడం ఇదే తొలిసారని టీటీడీ పేర్కొంది. బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శనం కల్పించడమే తమ లక్ష్యమని ఛైర్మన్ మీడియాకు తెలిపారు. బ్రహ్మోత్సవాల షెడ్యూల్, సీఎం పర్యటన సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ సర్వం సిద్ధం చేసింది. సెప్టెంబర్ 15న ఉత్సవాల ప్రారంభం రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. సెప్టెంబర్ 16న రిలయన్స్ సంస్థ విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను ఆయన ప్రారంభించడంతో పాటు, టీటీడీ 2027 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. భారీ ఏర్పాట్లు, భద్రత గతేడాదితో పోలిస్తే ఈసారి గరుడ సేవ రోజున 15-20 శాతం అధికంగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా రోజుకు 10 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్‌గా సిద్ధం చేస్తున్నారు. అన్నప్రసాదం ఏర్పాట్లను కూడా గతేడాది 6.13 లక్షల భోజనాల నుంచి ఈసారి 9.30 లక్షలకు (52% పెరుగుదల) పెంచారు. భద్రతాపరంగా 3,000 మంది పోలీసులు, 2,500 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని మోహరిస్తున్నారు. పారిశుద్ధ్యం కోసం అదనంగా 3,300 మంది సిబ్బందిని నియమించారు. తిరుపతి నగరంలో ప్రత్యేక హోల్డింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా భక్తులను తిరుమలకు తరలించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని రిటైర్డ్ సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లకు వర్తింపజేయడం, అన్నప్రసాదం వ్యర్థాలతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు, నారాయణవనం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో బంగారు తాపడం పనులకు ఆమోదం తెలిపారు. యాత్రకు వచ్చి అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ఈ కొత్త బీమా పథకాలు అండగా నిలుస్తాయని టీటీడీ విశ్వాసం వ్యక్తం చేసింది.

# జగన్ పాదయాత్ర ఏపీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే: యనమల



**అమరావతి, సెప్టెంబర్ 10:** స్థానిక సంస్థలు అంత ముఖ్యమైనవి కావని జగన్ భావించడం క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలనే దెబ్బతీసేలా ఉందంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. దీనివల్ల వైసీపీ అధినేత ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరి మరోసారి బయటపడిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతానని, తద్వారా తనకున్న అపఖ్యాతి మరింత పెరుగుతుందని భయపడే ఆ ఎన్నికలను ఎదుర్కోవడానికి వెనుకాడుతున్నారనే విషయం జగన్ తన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేస్తున్నారని అన్నారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటూ వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేశారని యనమల అన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో సహా బీసీల సంక్షేమం పట్ల జగన్ ఎప్పుడూ ఆసక్తి చూపలేదని విమర్శించారు. గత వైసీపీ హయాంలో రిజర్వేషన్ల శాతాన్ని 34శాతం నుంచి 24శాతానికి తగ్గించినప్పుడు జగన్ మౌనంగా ఉండిపోయారని.. దీనివల్ల బీసీలు 10శాతం రిజర్వేషన్లను కోల్పోయారని తెలిపారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మరోసారి మోసం చేయడం ద్వారా అధికారాన్ని దక్కించుకునేందుకే వచ్చే ఏడాది పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నారని విమర్శించారు. ఈ పాదయాత్ర రాష్ట్ర లేదా ప్రజల శ్రేయస్సు కోసం కాదని.. కేవలం రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయడానికే ఉద్దేశించినదంటూ యనమల రామకృష్ణుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ప్రైవేట్ భూమిని 22ఎలో పెడితే చర్యలు: అధికారులకు మంత్రి వార్నింగ్



**అమరావతి, సెప్టెంబర్ 08:** నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూమిని 22ఎలో పెడితే ఆ అధికారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. గురువారం అమరావతిలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏదైనా భూమిని 22ఎ జాబితాలో చేర్చేందుకు విధివిధానాలను స్పష్టం చేస్తూ జీవో నెం.445 ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. ఈ జీవో ప్రకారం ఏదైనా ప్రైవేట్ భూమిని 22ఎ జాబితాలో పెట్టాలంటే ఆ అధికారే దాన్ని నిరూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం కక్ష పూరితంగా 22ఎలో చేర్చిన 28 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించామని గుర్తు చేశారు. ఈ జీవో వచ్చిన తర్వాత 28,790 ఎకరాలను తొలగించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో 1,100 ఎకరాలను తొలగించామని.. మిగిలిన వాటిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ చెప్పారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మీ భూమి - బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి తెలిపారు. నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు ఈరోజు నుండి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఈ ఫ్రీ హోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్న 4 లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని చెప్పారు. దీర్ఘకాలికంగా శతాబ్దాల కాలం పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి, కోనసీమ జిల్లాల్లోని నాలుగు ప్రాంతాల్లో వేల మందికి వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# ఏపీకి మరో కీలక రైల్వే ప్రాజెక్టు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ధన్యవాదాలు



**అమరావతి:** రేణిగుంట-అరక్కోణం మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం ఏపీలో కనెక్టివిటీకి ఇది మరో పెద్ద ఊతమన్న సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు కోసం రూ.1,157 కోట్లు కేటాయించినట్లు వెల్లడి తిరుపతి, రాయలసీమకు ప్రయోజనం కలుగుతుందన్న డిప్యూటీ సీఎం పవన్ ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి ఇరువురు నేతల కృతజ్ఞతలుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో మూడవ, నాలుగవ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలకు మేలు జరగనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఎన్డీయే డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ హయాంలో ఆంధ్రప్రదేశ్ కనెక్టివిటీకి మరో పెద్ద ఊతం లభించింది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో 3వ, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏపీ పరిధిలోని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 46 కిలోమీటర్ల మేర రూ.1,157 కోట్ల వ్యయంతో పనులు జరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త లైన్ల నిర్మాణంతో రైళ్ల రద్దీ తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకల్లో సమయపాలన మెరుగుపడుతుందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా తిరుపతికి వెళ్లే యాత్రికులు, ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, సరుకు రవాణా కూడా వేగవంతమవుతుందని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్రం నిరంతరం మద్దతు ఇస్తోందని కొనియాడారు. "దేశవ్యాప్తంగా రూ.10,021 కోట్ల విలువైన ఐదు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో భారతీయ రైల్వే నెట్‌వర్క్ రూపురేఖలు మారనున్నాయి. దీనిద్వారా దాదాపు 540 కిలోమీటర్ల కొత్త సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది" అని ఆయన తెలిపారు. అరక్కోణం-రేణిగుంట 3, 4వ లైన్ల నిర్మాణం వల్ల తిరుపతికి, రాయలసీమ ప్రాంతానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దీనివల్ల రద్దీ తగ్గి పర్యాటకం, వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేసినట్లు అవుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తం 17 జిల్లాలు, 2,121 గ్రామాలు, దాదాపు 52 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ప్రతి కొత్త ట్రాక్ ప్రజలను అవకాశాలతో, వ్యాపారాలను మార్కెట్లతో అనుసంధానం చేస్తుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

# రాజ్‌భవన్‌కు చేరిన మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబ వివాదం




**అమరావతి:** గవర్నర్‌ను కలిసి రక్షణ కల్పించాలని కోరిన కోడలు మేఘన
వరకట్నం కోసం వేధిస్తూ, హత్యాయత్నం చేశారని ఫిర్యాదు
జోగి రమేశ్ సహా 11 మంది కుటుంబ సభ్యులపై ఇప్పటికే కేసు నమోదుకేసును తెలంగాణకు బదిలీ చేసుకోవాలని గవర్నర్ సూచిన? మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేశ్ కుటుంబ వివాదం మరో కీలక మలుపు తిరిగింది. ఆయన కోడలు మేఘన, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. తన భర్త, అత్తమామల నుంచి ప్రాణహాని ఉందని, తనకు తక్షణమే రక్షణ కల్పించాలని ఆమె గవర్నర్‌ను అభ్యర్థించారు. వరకట్న వేధింపులు, హత్యాయత్నం వంటి తీవ్ర ఆరోపణలతో ఆమె గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన మేఘన, తన అత్తమామలు అదనపు కట్నం కోసం తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తన భర్త రాజీవ్, మామ జోగి రమేశ్, అత్త శకుంతల సహా కుటుంబ సభ్యులు తనపై పలుమార్లు హత్యాయత్నం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తన వాదనలు విన్న గవర్నర్, ఈ కేసును తెలంగాణకు బదిలీ చేసుకుంటే న్యాయపోరాటానికి సులభంగా ఉంటుందని సూచించినట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో మేఘన తొలిసారిగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పెళ్లి సమయంలో తన కుటుంబం రూ.5 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, అదనంగా మరో రూ.5 కోట్లు, కార్లు, ఆభరణాలు తీసుకురావాలని వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. గోవా పర్యటనలో పడవ నుంచి నీటిలోకి నెట్టేసి గతంలో ఆరోపించారు. దీంతో జోగి రమేశ్ సహా 11 మందిపై వరకట్న వేధింపులు, గృహ హింస, హత్యాయత్నం కింద కేసు నమోదైంది. అయితే, ఈ ఆరోపణలను జోగి రమేశ్ కుటుంబం ఖండించింది. ఇది కేవలం కుటుంబ వివాదమని, దానికి రాజకీయ రంగు పులుముతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కేసు లో ఇప్పటికే కొందరు నిందితులు ముందస్తు బెయిల్ పొందారు.

# కాకినాడ జిల్లాలో పులి సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



**కాకినాడ జిల్లా:** ప్రత్తిపాడు మండలం ధారపల్లి సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పులి కదలికలు, ప్రస్తుత పరిస్థితి, అటవీ శాఖ చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అటవీ సరిహద్దు గ్రామాల భద్రతకు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపైనా ఆరా తీశారు. ఈ సమీక్షలో అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి కదలికలపై అటవీ శాఖ, 'హనుమాన్' బృందాలు నిరంతర నిఘా కొనసాగించాలని పవన్ ఆదేశించారు. పులి జనావాస ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, స్థానిక రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, పులికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ సూచించారు.

# మంత్రి పదవి పోయాక.. మతి భ్రమించిందా?




**నెల్లూరు, సెప్టెంబర్ 10:** వైసీపీ ఆధ్వర్యంలో కొవ్వూరులో జరిగిన స్థానిక సంస్థల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ వేమిరెడ్డిపై చేసిన వాఖ్యలపై కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఫైర్ అయ్యారు. 'ఎన్నో సార్లు వేమిరెడ్డి దగ్గరకి వచ్చి సాయం చెయ్యమని పొర్లు దండాలు పెట్టిన సంగతి మరచిపోయవా..? మినిస్టర్ పదవి పోయాక మతి భ్రమించిందా..? మంత్రిగా ఉన్న రెండేళ్ల కాలంలో నువ్వు ఎన్నో దందాలు చేశావు. వాటన్నింటికీ మా దగ్గర సాక్ష్యాలున్నాయి. మైనింగ్‌లో ఎంత దోచుకున్నావో.. అన్నీ బయటపెడతాం' అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనిల్ యాదవ్ చేస్తున్న అసత్య ఆరోపణల వల్లే క్వార్జ్ వ్యాపారం నుంచి బయటికి వచ్చామని ప్రశాంతి రెడ్డి అన్నారు. 76 మంది క్వార్జ్ వ్యాపారుల దగ్గర నుంచి అనిల్ వందల కోట్లు దోచుకున్నాడని ప్రశాంతి ఆరోపించారు. అనిల్ అక్రమ వసూళ్లకి సంబంధించిన ఆధారాలని మీడియాకి చూపించారు. రూప్ కుమార్ ని ఢీ కొట్టే దమ్ము లేక వేమిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'ఎన్నికల సమయంలో మా దగ్గర డబ్బులు తీసుకుని మమ్మల్నే విమర్శిస్తున్నావా.. నెల్లూరులో తంతే.. నరసరావుపేట లో పడ్డావ్.. అక్కడి నుంచి చెన్నై వెళ్ళావ్.. జగన్ నీకు ఇంతవరకు అడ్రెస్ కూడా ఇవ్వలేదు.. నిన్ను నమ్ముకున్న ఖలీల్‌ని డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయించావు. మీ వల్ల ఆత్మహత్యకు పాల్పడిన ఓ కాంట్రాక్టర్‌ను మేము కాపాడాము. విమర్శలు చేసే ముందు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోమ'ని ఎమ్మెల్యే హితవు పలికారు.

# ఇంద్రకీలాద్రిపై హరిత సిరులు - కాంక్రీట్ జంగిల్‌కు చెక్ - దసరా నాటికి కనకదుర్గమ్మ సన్నిధి సుందరీకరణ



**అమరావతి :** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ సన్నిధి లో పచ్చదనం పరిమళించనుంది. ప్రస్తుతం కాంక్రీట్ జంగిల్‌గా మారిన ఆలయ పరిసరా లను అందమైన వృక్షాలు, మొక్కలతో తీర్చిదిద్దేం దుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రి సుందరీకరణ పట్టాలెక్కిస్తున్నారు. కనుమరుగైన పచ్చదనం : ప్రస్తుతం దుర్గమ్మ గుడితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో చల్లని నీడనిచ్చే ఒక్క చెట్టు కూడా లేదు. కనకదుర్గానగర్, జాతీయ రహదారి వెంట ఎక్కడా పచ్చదనం కనిపించడం లేదు. అభివృద్ధి పనుల్లో భాగంగా భవన నిర్మాణాలు చేపట్టడమే ఇందుకు ప్రధాన కారణం. ఇటీవల నిర్మించిన అన్నదానం, ప్రసాదం పోటు భవనాలు, పాత మహామండపం, కనకదుర్గ పైవంతెన పనుల సమయంలో ఇక్కడున్న చాలా వృక్షాలను తొలగించారు. దీంతో ఆలయ పరిసరాలు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌ను తలపిస్తున్నాయి. కనీసం నీడ కూడా లేకపోవడంతో వేసవిలో రాజమార్గం గుండా నడిచే భక్తుల పాదాలు బొబ్బలెక్కుతున్నాయి. మళ్లీ హరిత శోభ : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏడీసీ ఆధ్వర్యంలో బ్యూటిఫికేషన్ చేపట్టారు. అప్పటి ఈవో సూర్యకుమారి హయాంలో కనకదుర్గానగర్ వైపు కొండ పక్కన ఏటవాలు ప్రాంతంలో రకరకాల పూలమొక్కలు పెంచారు. కానీ, ఆ తర్వాత వాటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అవన్నీ కనుమరుగయ్యాయి. ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అప్పట్లో ఈ పనులు చేశారు. ఇప్పుడు మళ్లీ ఏడీసీ ఆధ్వర్యంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏడీసీ చైర్‌పర్సన్, ఎండీ డి.లక్ష్మీపార్థసారథి బుధవారం ఆలయ పరిసరాలను స్వయంగా పరిశీలించారు. ఎక్కడెక్కడ పచ్చదనం పెంచవచ్చో ఈవోతో కలిసి పర్యవేక్షించారు. సుగంధ వృక్షాలు, ఔషధ మొక్కలతో : గతంలో ఇంద్రకీలాద్రిపై అంతటా సుగంధ వృక్షాలు, ఔషధ మొక్కలు పెంచాలని నిర్ణయించినా, అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ఆ ఆలోచనను అమలు చేయనున్నారు. అన్ని ప్రధాన భవనాల వద్ద, కనకదుర్గానగర్‌లోని రాజమార్గం వెంట భారీగా వృక్షాలను పెంచాలని యోచిస్తున్నారు. దీనివల్ల భక్తులకు ఎండ కష్టాలు తీరడమే కాకుండా, ఆలయ పరిసరాలు అత్యంత ఆహ్లాదకరంగా మారనున్నాయి. దసరా నాటికి పూలమొక్కలతో ముస్తాబు : సుందరీకరణ పనుల్లో భాగంగా అక్టోబర్ 11న ప్రారంభమయ్యే దసరా వేడుకలపై అధికారులు ముందుగా దృష్టి పెట్టారు. ఉత్సవాల నాటికి ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు వెంట ఆకర్షణీయమైన పూలమొక్కలను ఏర్పాటు చేయనున్నారు. మెట్ల మార్గం, యాగశాల తదితర భక్తులు సందర్శించే ప్రాంతాలన్నింటినీ పూలమొక్కలతో సర్వాంగ సుందరంగా అలంకరించనున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక భావనతో పాటు ఆహ్లాదకర వాతావరణం దరిచేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

# 16 ఏళ్ల రికార్డు బద్దలు కొట్టిన ఛోటా ప్యాకెట్.. అదేంటంటే?



దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ బ్యాట్‌తో చరిత్ర సృష్టించాడు. సౌత్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 350 పరుగులు చేసిన అతడు, టోర్నీలో ఒకే మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతో భారత క్రికెట్‌లో 16 ఏళ్లుగా కొనసాగుతున్న రికార్డును తన పేరిట మార్చుకున్నాడు.తొలి ఇన్నింగ్స్‌లో భారీ డబుల్..

సౌత్ జోన్‌పై తొలి ఇన్నింగ్స్‌లో ఇషాన్ ఏకంగా 270 పరుగులు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ అతడి బ్యాట్ ఆగలేదు. మరో 80 పరుగులు సాధించాడు. దీంతో రెండు ఇన్నింగ్స్‌ల మొత్తం 350 పరుగులకు చేరింది. ఒకే మ్యాచ్‌లో ఇషాన్ ప్రదర్శించిన ఈ పరుగుల వరదే దులీప్ ట్రోఫీ రికార్డుల్లో అతడిని అగ్రస్థానానికి చేర్చిందిఇషాన్ కిషన్ ఈ ఘనతతో మాజీ భారత వికెట్‌కీపర్ దినేశ్ కార్తిక్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. 16 ఏళ్ల క్రితం వెస్ట్ జోన్‌పై ఒక దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో కార్తిక్ మొత్తం 333 పరుగులు చేశాడు. ఇషాన్ 350 పరుగులతో ఆ మార్కును దాటడంతో కొత్త రికార్డు నమోదైంది.టాప్ జాబితాలో ఇషాన్..దులీప్ ట్రోఫీలో ఒక మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఇషాన్ ఇప్పుడు నంబర్ వన్. కార్తిక్ 333 పరుగులతో తర్వాతి స్థానంలో ఉండగా, రమణ్ లాంబా 320, యూసుఫ్ పఠాన్ 318, కేఎల్ రాహుల్ 315 పరుగులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలోని ఇతర ఆటగాళ్లను అధిగమిస్తూ ఇషాన్ 350 పరుగులతో ప్రత్యేక స్థానం సంపాదించాడు.ఈస్ట్ జోన్‌కు ఇషాన్ అండ..సౌత్ జోన్‌తో ఫైనల్లో ఇషాన్ కిషన్ బ్యాటింగ్ ప్రదర్శన ఈస్ట్ జోన్‌కు కీలకంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 80 పరుగులతో మొత్తం 350 పరుగులు చేయడం ద్వారా తన కెప్టెన్సీలో జట్టుకు భారీ సహకారం అందించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో అతడి ఈ ప్రదర్శన భారత దేశవాళీ క్రికెట్‌లో ప్రత్యేక రికార్డుగా నమోదైంది.

# టీమిండియాకు బిగ్ షాక్.. అఫ్గాన్ టీ20 సిరీస్‌కు స్టార్ పేసర్ దూరం




అఫ్గానిస్థాన్‌తో త్వరలో జరగబోయే టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాను గాయాల భయం వెంటాడుతోంది. ఫిట్‌నెస్ ఆధారంగా జట్టులోకి ఎంపికైన నలుగురు కీలక ఆటగాళ్లలో యంగ్ పేసర్ హర్షిత్ రాణా పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ సిరీస్ నుంచి తప్పుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా బుమ్రా, నితీష్ కుమార్ రెడ్డిల రీఎంట్రీ మీద సస్పెన్స్ కొనసాగుతోందిహర్షిత్ రాణాకు మళ్లీ తిరగబెట్టిన గాయం భారత్, అఫ్గానిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లన్నీ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరగనున్నాయి. దీనికోసం భారత్ ఆటగాళ్లు ఇప్పటికే ఢిల్లీ చేరుకుంటున్నారు. అయితే జట్టులో చోటు దక్కించుకున్న యంగ్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఫిట్‌నెస్‌పై బీసీసీఐ ఆశలు నిరాశగా మారాయి. పిక్క కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) నుంచి అతను ఇంకా పూర్తిగా కోలుకోలేదని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. టీ20 ప్రపంచకప్‌కు ముందు గాయపడిన అతను ఇంగ్లాండ్ పర్యటనలో రీఎంట్రీ ఇచ్చినప్పటికీ మళ్లీ అదే గాయం బాధిస్తుండటంతో అఫ్గాన్ సిరీస్‌కు దూరం కాక తప్పలేదు.

గ్రీన్ సిగ్నల్ సాధించిన వాషింగ్టన్ సుందర్

జట్టుకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చే అంశం ఏంటంటే.. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి స్థాయిలో కోలుకున్నాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షల్లో అతను పాస్ అయ్యాడు. టీ20 సిరీస్ ప్రారంభ మ్యాచ్ నుంచి తుది జట్టులో ఆడేందుకు సుందర్ అందుబాటులో ఉంటాడని బోర్డు ప్రతినిధి తెలిపారు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ లోతును పెంచడంతో పాటు పవర్ ప్లేలో పొదుపుగా బౌలింగ్ చేయగల సుందర్ రాకతో భారత స్పిన్ విభాగం మరింత బలోపేతం కానుంది.

బుమ్రా, నితీష్ రెడ్డి గాయాలపై సస్పెన్స్

టీమిండియా ప్రధాన వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, తెలుగు యంగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి రీఎంట్రీ మీద క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జులైలో జరిగిన ఇంగ్లాండ్ వన్డే పర్యటన నుంచి బుమ్రా ఎడమ మోకాలు గాయంతో బాధపడుతున్నాడు. నితీష్ రెడ్డి తొడ కండరాల గాయం (క్వాడ్రిసెప్స్) కారణంగా మైదానానికి దూరమయ్యాడు. ప్రస్తుతం వీరిద్దరూ కోలుకునే దిశగా అడుగులు వేస్తున్నారని, ఎన్‌సీఏ మెడికల్ టీం వీరి పురోగతిని నిశితంగా

# భారత్ వర్సెస్ ఆఫ్ఘానిస్తాన్ పోరుకు అంతా సిద్ధం.




భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఆసక్తికరమైన మూడు మ్యాచ్‌ల ౨20 సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఈ సిరీస్ ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ల టెలివిజన్ ప్రసార హక్కులను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ దక్కించుకుంది. దీంతో భారత్‌తో పాటు నేపాల్, మాల్దీవులు, భూటాన్‌లోని క్రికెట్ అభిమానులు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా ఈ మ్యాచ్‌లను వీక్షించవచ్చు.ఓటీటీలో మ్యాచ్‌లు చూడాలనుకునే వారికి సోనీ లివ్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించే అవ కాశం లేదు. ఫ్యాన్‌కోడ్ యాప్‌లో మాత్రమే ఈ మ్యాచ్‌లు అందు బాటులో ఉంటాయి. ఎక్కువమంది చదివినది: ఎఅఎవశీ: 16 ఫోర్లు, 12 సిక్సర్లతో బీభత్సం.. 37 బంతుల్లో సెంచరీ.. వైభవ్ కంటే డేంజరస్‌గా ఉన్నాడేందయ్యా..!

ఈ సిరీస్ ముందు టీమ్ ఇండియాకు కొన్ని ప్లేయర్ ఫిట్‌నెస్ అప్‌డేట్స్ ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించినట్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధికారికంగా ప్రకటించింది. అయితే, తేదీన అతడు ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనే అవకాశం ఉంది. టెస్ట్ పూర్తయ్యాకే బుమ్రాను సిరీస్‌కుస్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతో సహా మరో ఇద్దరు ప్లేయర్ల ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే తొలి ౨20 మ్యాచ్‌కు మరో నాలుగు రోజులే సమయం ఉండగా, బుమ్రా ఇంకా మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేయలేదు. ఈ నెల తొమ్మిదవ తేదీన అతడు ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనే అవకాశం ఉంది. టెస్ట్ పూర్తయ్యాకే బుమ్రాను సిరీస్‌కు పంపాలా వద్దా అనే దానిపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుంది.

క, హర్షత్ రాణ, నితీష్ కుమార్ రెడ్డి ఇద్దరూ ఇప్పటికే ఫిట్‌నెస్ టెస్టులు, మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేశారు. అయినప్పటికీ, వారిని ఇంకా పూర్తిగా ఫిట్‌గా ప్రకటించలేదు. ఈ నెల తొమ్మిదిన సాయంత్రానికి తుది ఫిట్‌నెస్ నివేదిక వెలువడే అవకాశం ఉంది.

# బంగారం కొనాలనుకునేవారికి భారీ ఊరట.



. ధరలు ఒక్కసారిగా పతనం

గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.బంగారం ధరలు ఇవే..

-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది.-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి.వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది.-హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది.-ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

# రేషన్ కార్డు ఈకేవైసీ ఇంకా పూర్తి చేయలేదా



రేషన్ కార్డు ఉన్నవారు తమ ఈకేవైసీని పూర్తి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రేషన్ కార్డుల్లో దుర్వినియోగాన్ని అరికట్టడం, బ్లాక్ మార్కెటింగ్‌ను అడ్డుకోవడం, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందేలా చేయడంలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈకేవైసీ పూర్తి చేసేందుకు మీరు రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పని లేదు. రేషన్ డీలర్ల అవసరం కూడా లేదు. ఇందుకోసం ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ కూడా తిరగాల్సిన పని లేదు. ఇంట్లోనే ఉండి మొబైల్ ద్వారా ఈ ప్రక్రియ సులువుగా పూర్తి చేయవచ్చు. ఈ విషయం చాలామంది తెలియక రేషన్ షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొంతమంది మీ సేవ కేంద్రాల చుట్టూ కేవైసీ కోసం తిరుగుతుంటారు. ఆ అవసరం లేకుండా మొబైల్ ద్వారా రెండు నిమిషాల్లోనే కేవైసీ పూర్తి చేసుకోవచ్చుఈ యాప్ ఒక్కటి ఉంటే చాలుకేంద్ర ప్రభుత్వం మేరా రేషన్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో మీ రేషన్ కార్డుకు సంబంధించిన వివరాలతో పాటు కేవైసీ కూడా కంప్లీట్ చేయవచ్చు. మీ రేషన్ కార్డు డిజిటల్ కాపీ డౌన్ లోడ్ చేసుకోవడం, మార్పులు, చేర్పులు చేసుకోవడం, ఇప్పటివరకు ఎంత రేషన్ తీసుకున్నారనే వివరాలు తెలుసుకునే సదుపాయం ఉంది. మీరు కేవైసీ ఇదే యాప్ ద్వారా చేసుకోచ్చు. మేరా రేషన్ యప్, ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ఉంటే సరిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ రెండు యాప్స్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేయడం ఎలా..?

-మేరా రేషన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోండి

-యాప్ ఓపెన్ చేశాక మీ రాష్ట్రాన్ని ఎంచుకోండి-అనంతరం మీ రేషన్ కార్డు నెంబర్, క్యాప్చా నమోదు చేయండి-ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయండి-ఆ తర్వాత ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ సాయంతో మీ ఫేస్ కెమెరా స్క్రీన్‌కు చూపించండి-కళ్లు బ్లింక్ చేయడం ద్వా స్కాన్ సులువుగా పూర్తవుతుంది-ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్క్రీన్‌పై సక్సెస్ అని కనిపిస్తే మీ కేవైసీ పూర్తయినట్లు అర్థం చేసుకోవచ్చు.ఆఫ్‌లైన్ ద్వారా చేసుకోవడం ఎలా..?మీ సమీపంలోని ఏదైనా రేషన్ షాపుకు వెళ్లి మీ రేషన్ కార్డు అందించండి. డీలర్ వద్ద ఉండే బయోమెట్రిక్ మెషిన్ ద్వారా మీ వేలిముద్రలు అందించడం వల్ల ఈకేవైసీ పూర్తవుతుంది. అలాగే సమీపంలోని మీ సేవా కేంద్రానికి వెళ్లి అయినా పూర్తి చేయవచ్చు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీఒక్కరూ ఈ

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?

ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్ౖరాఖీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్‌ఆర్‌ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్



ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంది్రా పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖఎూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ౦ సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.



ప్రదీప్ రంగనాథన్ నటించిన 'డ్రాగన్' చిత్రంతో హీరోయిన్ కయాదు లోహార్ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతకు ముందుకు ఈ అమ్మడు తెలుగులో అల్లూరి అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా పెద్దగా ఆకట్టుకుకొలేదు. ఇక ఈ చిన్నది ఫంకీ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆమె తమిళం, తెలుగు చిత్రసీమలలో చాలా బిజీగా ఉంది. సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. మరోవైపు తెలుగులోనూ బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కాయదు హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా కయాదు లోహార్ చేసిన కొన్ని కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో ఆడవాళ్లను చూపించే విధానంపై కయాదు లోహార్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సినిమాల్లో మహిళలను కేవలం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే ఐటెమ్ లా చూపించే ధోరణిని తాను ఒప్పుకోనని తేల్చి చెప్పింది కాయదు. స్పష్టం చేశారు యంగ్ హీరోయిన్ కయాదు లోహార్. కథ, పాత్ర డిమాండ్ చేస్తే పరిమితులకు లోబడి నటించడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కేవలం లైమ్ లైట్ కోసమో లేదా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడానికో అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించే ఆలోచన తనకు అస్సలు లేదని చెప్పుకొచ్చింది కయాదు లోహార్. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.అస్సాంలో పుట్టి పెరిగినా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సత్తా చాటుతోంది కాయదు లోహార్. తన అందం, అభినయంతో కుర్రకారులో క్రేజ్ తెచ్చుకుందీ ముద్దుగుమ్మ. మోడలింగ్ తో కెరీర్ మొదలు పెట్టిన కాయదు లోహార్. 'టైమ్స్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించిన కయాదు ఆ తర్వాత నటనారంగం వైపు అడుగులు వేశారు. కన్నడలో 'ముగిల్‌పేటే' చిత్రంతో కెరీర్ ప్రారంభించింది ఈ ముద్దుగుమ్మ ..

## ఆడపిల్లలంటే ఆట వస్తువులు కాదు.. అలా చూపిస్తే ఒప్పుకోను

## చూడ్డానికి సరదాగా కనిపించే షాలినీ జీవితంలో ఇంతటి విషాదం ఉందా



బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 రసవత్తరంగా జరుగుతోంది. సెప్టెంబర్ 06న ప్రారంభమైన ఈ రియాలిటీ షోలో మొత్తం 16 మంది కంటెస్టెంట్స్ అడుగు పెట్టారు. అందులో 10 మంది సెలబ్రిటీ కంటెస్టెంట్స్ కాగా, మరో ఆరుగురు కామనర్స్ కోటాలో హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చారు. అలా అగ్ని పరీక్ష సీజన్ 2 లో సత్తా చాటి మెయిన్ కంటెస్టెంట్ గా హౌస్ లోకి అడుగు పెట్టిన ఆరుగురిలో షాలినీ పటేల్ ఒకరు. ఆస్ట్రేలియాలో ఉండే ఈ తెలుగమ్మాయి సోషల్ మీడియాలో బాగా ఫేమస్. ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ రీల్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ పాపులారిటీతోనే బిగ్ బాస్ అగ్ని పరీక్షకు ఎంపికైంది. తన దైన ఆట, మాట తీరుతో జడ్జీలతో పాటు బిగ్ బాస్ అభిమానులను ఇంప్రెస్ చేసింది. కాగా 'అగ్ని పరీక్ష 2' కాంటెస్ట్ లో షాలినీ ని చూసినప్పుడు చాలా మంది ఈ అమ్మాయికి పొగరు, యాటిట్యూడ్ ఎక్కువ అని అనుకున్నారు. అసలు ఈ అమ్మాయి బిగ్ బాస్ హౌస్ లోకి రాకూడదు అని కూడా చాలా మంది కోరుకున్నారు. రివ్యూయర్స్ తో పాటు నెటిజన్లు కూడా షాలినీపై పలు సందర్భాల్లో తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. అయితే ఎప్పుడూ యారోగెంట్ గా కనిపించే షాలినీ జీవితంలో కొన్ని విషాద సంఘటనల గురించి చాలా మందికి తెలియదు. బహుశా వాటి కారణంగానే ఆమె ఎప్పుడూ సీరియస్ గా కనిపిస్తుందేమోనని నెటిజన్లు అభిప్రాయపడుఉతన్నారు.బిగ్ బాస్ అగ్ని పరీక్ష సీజన్ 2' పూర్తి అయ్యాక, బిగ్ బాస్ 10 లోకి ఎంట్రీ ఇచ్చేముందు షాలినీ పటేల్ ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది షాలిని. ఇదే క్రమంలో తన జీవితంలో జరిగిన విషాదాలను కూడా షేర్ చేసుకుంది. 'నాకు 8 ఏళ్ల వయస్సులోనే అమ్మ చనిపోయింది. ఆ తర్వాత కొన్నేళ్లకు నాన్న కూడా చనిపోయాడు. నేను ఈ విషయాన్ని అగ్ని పరీక్ష కాంటెస్ట్ లో చెప్పలేదు. ఎందుకంటే సానుభూతి తో ఓట్లు సంపాదించడం నాకు ఇష్టం లేదు' అంటూ చెప్పుకొచ్చింది షాలిని. ప్రస్తుతం షాలినీ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. అయితే ఈ విషయంలో కూడా కొందరు షాలినీని ట్రోల్ చేస్తున్నారు. ఇప్పుడు బిగ్ బాస్ హౌస్ లో సానుభూతికి ఉపయోగపడుతుందనే షాలినీ వీడియోలు బయటకు వచ్చాయని కొందరు షాలినీ ని విమర్శిస్తున్నారు.




## '15 ఏళ్ల నా కల నెరవేరింది.. నా బిడ్డలా చూసుకున్నా

మాస్ మహరాజా రవితేజ- శివ నిర్వాణ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ తో తెరకెక్కిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా ఇప్పటికే రూ. 200 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఈ సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతుండడం విశేషం. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.ఇదిలా ఉంటే ఇరుముడి సినిమా నుంచి తాజాగా మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. కార్తీకమాసం ఫుల్ వీడియో పాటను ఇరుముడి టీమ్ విడుదల చేసింది. ఈ పాటకు డైరెక్టర్ శివ నిర్వాణ లిరిక్స్ అందించడం విశేషం. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ పాడడంతో పాటు కంపోజ్ చేశారు. అయ్యప్ప స్వామి భక్తి దీక్ష విశిష్టతను, ఆధ్యాత్మిక పరివర్తనను అత్యంత హృద్యంగా ఆవిష్కరిస్తూ ఈ 'కార్తీకమాసం..' నూ రూపొందించారు. మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. కాగా ఇరుముడి సినిమాలోని పాటలన్నీ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ముఖ్యంగా 'మల్లెపూల పల్లకి సాంగ్'కు ఆడియెన్స్ థియేటర్లలో పూజలు, హారతులు పడుతున్నారు. ఇటీవలే ఈ సాంగ్ ఫుల్ వీడియోను కూడా రిలీజ్ చేశారు మేకర్స్.

## డియెన్స్ గెట్ రెడీ.. ఓటీటీలోకి వచ్చేస్తోన్నరవితేజ 'ఇరుముడి'!



మాస్ మహరాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇరుముడి సినిమా సంచలన విజయం సాధించింది. తండ్రి, కూతుళ్ల సెంటిమెంట్ కు తోడు అయ్యప్ప స్వామి నేపథ్యం ఉండడంతో ఇరుముడి సినిమాకు బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు వచ్చాయి. ఇప్పటికే ఈ సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. రిలీజై మూడు వారాలు గడుస్తున్నా ఇరుముడి సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల ట్రాక్టర్లతో వెళ్లి మరీ థియేటర్లలో ఈ సినిమాను చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరుముడి సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ పై ఆసక్తి రేపుతోంది. సాధారణంగా ఒక సినిమా థియేటర్లలో రిలీజయ్యాక నాలుగైదు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేస్తోంది. మరీ పెద్ద సినిమాలైతే ఆరు వారాలు పట్టవచ్చు. మరీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఇరుముడి ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఫ్యాన్సీ ధరకు 'ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం సినిమా విడుదలైన నాలుగు వారాల తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకురావాల్సి ఉంది. దీని సెప్టెంబర్ 18 నుంచే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే ప్రచారం జోరుగా సాగింది.

అయితే ఇప్పుడు ఇరుముడి స్ట్రీమింగ్ డేట్ మారిందని సమాచారం. థియేటర్లలో మంచి కలెక్షన్లు వస్తున్నందున ఓటీటీ విడుదలను మరికొన్ని రోజులు వాయిదా వేసే యోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. దీనిపై వారు ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇరుముడి స్ట్రీమింగ్ మరింత ఆలస్యం కావొచ్చునని తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ రానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాలో రవితేజ కూతురిగా నటించిన నక్షత్ర బాగా హైలెట్ అయ్యింది. అలాగే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన ఈ పాటలు సినిమా విజయంలో కీలక పాత్రలు పోషించాయి.

## నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా




టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్

## విజయ్ అభిమానులకు క్రేజీ న్యూస్.. రణబాలి టీజర్ రిలీజ్




టాలీవుడ్ స్టార్, రౌడీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న మూవీ రణబాలి. ఈ మూవీ టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీకి సంబంధించిన క్రేజీ అప్డేట్ వచ్చింది. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్ తాజాగా చిత్ర బృదం రిలీజ్ చేసింది. 19వ శతాబ్దం 1854-1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి చారిత్రక నేపథ్యంలో రాయల సీమ ప్రాంత అధిపత్య పోరాటాలు, వాస్తవ ఘటనల ఆధారంగా ఈ మూవీ తెరక్కెతున్న విషయం తెలిసిందే. కాగా, రీసెంట్‌గా రిలీజ్ చేయగా సినిమా టీజర్ అదిరిపోయింది. ఇందులో విజయ్ దేవరకొండ శింగనమల బొబ్బిలి రణబాలి పాత్రలో కనిపించి, తన నటనతో అందగొట్టాడు. యాక్షన్ సీన్స్, తన డైలాగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ఈ సినిమాకు మ్యూజిక్ ప్రాణం పోసిందని చెప్పాలి. సినిమాలో సంగీతం చాలా అద్భుతంగా ఉంది. అలాగే స్టార్ బ్యూటీ రష్మిక విజయ్ దేవరకొండ భార్య, జయమ్మ పాత్రలో తన నటనతో ఆకట్టుకుంది. మొత్తానికి టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది. ఇక ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.